# (ప్ర)రేషన్

హాల్లో పాఠక మహాశయులారా! మీరు కాస్త తోడువస్తే కనిపించే ఆ ఇంట్లోకెళదాం. ఎందు కంటారా? ఆ ఇంట్లో ఓ విశేషం చూపిస్తాను. మీ తోడు ఎందుకంటే ఇది తెల్లవారు ఝాము నాలుగు గంటలు కదా! నన్ను చూసి ఏ దొంగో అనుకుని వీరబాదుడు బాదితే మీరు కూడా కొంచెం పంచుకుంటారని అడుగుతున్నాను. అయితేరానంటారా? సరే. నేను వెళుతున్నాను. నేను ఇంట్లోనుండి బయటకు ఏ రూపంలో వస్తానో కాస్త గమనిస్తుండండి మరి!

"ఏవండీ!...... ఏవండీ....!" భార్య చంచలాక్షి గొంతులో ప్రేమ, గారాం మేళవించి మరీ పిలిచింది.

"ఏమిటి?" నిద్రలో జోగుతూ అన్నాడు పున్నారావు.

"నిద్రలేవండీ ప్లీజ్!" బ్రతిమాలింది చంచలక్షి.

"నాకు మూడ్ లేదు. నిద్ర వస్తున్నది" అన్నాడు కళ్ళు తెరవకుండానే.

చంచలాక్షి కినుక్కున నవ్వి చటుక్కున దుప్పటి నిండుగా కప్పుకుని వంకర్లు తిరిగిపోయింది.

"అమ్మో!" అని గావుకేక పెట్టాడు పున్నారావు.

"ఏమైందండి" కంగారుపడి అడిగింది చంచలాక్షి.

"నా సిగ్గు సింగారం కాను. నేను మూడ్ లేదన్నంత మాత్రాన వంకర్లు తిరిగిపోయి డొక్కలో తన్నావా?" వినుక్కున్నాడు.

"ఆ మాత్రానకే ఓర్చుకోలేరా వంకాయ్!" మూతి గిరగిర తిప్పుతున్నది.

"ఆ...అవును. రాత్రి వంకాయకూర వండి పెట్టావు కదా! అందుకే కడుపులో దురదపుడుతోంది. పొట్టమీద బరబరా గీక్కున్నాడు. మంటపుట్టికెవ్వున అరిచాడు.

"నోరు తెరవండి కడుపులో గోకుతాను" ముచ్చటపడింది చంచలాక్షి.

"నా గోకుడు ముచ్చట నాశనం కాను, అలా గోకి గోకి ఒళ్ళంతా పుళ్ళు మయం చేశావు. అయినా అర్ధరాత్రి ఎందుకు లేపావు" చిరుబురులాడాడు పున్నారావు.

"అయ్యో నా మతి మండా! మిమ్మల్ని ఎందుకులేపానో మర్చిపోయాను. ఎందుకు లేపానండీ" బుగ్గలు వత్తుకున్నది.

"నా డొక్కలో పొడవటానికి" వినుక్కుంటూ ముసుగెట్టాడు పున్నారావు.

"ఆ.. గుర్తు కొచ్చిందండోయ్! ఇవాళ కొత్త రేషన్‌కార్డులిస్తున్నారట. మీరు ఆఫీసుకు సెలవుపెట్టి ఆ లైన్లో నిలబడి కార్డు తీసుకు రావాలి" వివరించింది.

"నా వల్ల కాదు. నువ్వే వెళ్ళి తెచ్చుకో" అన్నాడు కాళ్ళు గబగబా బాదుకుని.

కప్పుకున్న దుప్పటిలాగి అవతల పారేసి "సినిమా టికెట్లకోసం గంటలు తరబడి నిలబడగలను. కానీ ఇలాంటి చోట నిలబడితే నా కాళ్ళు నొప్పులు పుడతాయి" అన్నది.

"నేను ఆఫీసుకు సెలవు పెట్టను కాక పెట్టను" ప్రతిజ్ఞ చేశాడు పున్నారావు విసురుగా.

"అయితే వినండి. ఈ రోజునుండి మీరు

## హాస్యం హాస్యం



-మహర్షి

వంకాయ కూర, వంకాయపచ్చడి, వంకాయ టిఫిన్, వంకాయ సాంబారు వండి పెడతాను. మీరు దురద దురద అంటూ గోల చేస్తుంటే ఎంచక్కా నేను మీ ఒళ్ళంతా నా అందమైన గోళ్ళతో గోకుతూ" ముచ్చట పడింది.

"నీ వంకాయ నాశనం కాను. ఆఫీసుకు లీవ్ పెట్టి రేషన్‌కార్డు తెస్తాను. మరి చస్తానా!" పరపరా గోక్కొపోయి ఆగిపోయాడు పున్నారావు.

************

పున్నారావు హడావిడిగా వంకాయలేని టిఫిన్ తిని పరుగు పరుగున రేషన్‌కార్డులిచ్చే చోటకు పరుగుతీశాడు. అప్పటికే ఓ పర్లాంగు దూరం క్యూలో నిలబడి వున్నారు. ఆఫీసుకు సెలవు పెట్టు కనీసం కార్డు కూడా సంపాదించకుండా యింటికెళితే భార్య వంకాయ వంట చేసి పెడుతుందని గుర్తుకొచ్చి ఎలాగైనా ప్రయత్నించాలని క్యూలో దూరాడు పున్నారావు.

ఎవరి ఆతృత వారిది. ఒకరు ముందుకు తోస్తుంటే ఒకరు వెనక్కి నెడుతున్నారు. మధ్యలో ముసలాళ్ళ అరుపులు కొందరు బూతులు తిడుతున్నారు. బూతులు వింటే చంచలాక్షి ఎన్ని వంకర్లు తిరిగిపోతుందో అనుకున్నాడు పున్నారావు. పైన ఎండ. ఒంటి నిండా చెమట. బట్టలు నలిగి పోతున్నాయి. జుట్టు చెరిగి పోయింది. సందట్లో సడేమియా అన్నట్లు సోడాల వాళ్ళు, ఐస్ క్రీముల వాళ్ళు తమ బిజినెస్ జోరుగా సాగిస్తున్నారు.

నాలుగు గంటల తరువాత నాలుక పిడచ కట్టుకు పోయి, కాళ్ళు పీకుతుండగా పున్నారావు వంతు వచ్చింది. ఒంట్లో ఓపిక కూడా లేదు. చేతిలోని కార్డు అందించి నిలబడ్డాడు. కార్డు లిచ్చే ఆమె పున్నారావుని ఎగా దిగా చూసి పైట చెంగు ముఖాన కప్పుకుని కిసుక్కున నవ్వింది. అర్థంకాని పున్నారావు హి..హి... అన్నాడు ఓపికలేకపోయినా. ఆమె ఓ అయిదు నిమిషాలు వెదికి కార్డు తీసి అందించి మరోసారి నవ్వింది. పున్నారావు కార్డు తెరచి ఆశ్చర్యంగా నోరు తెరచి "నా పేరు పున్నారావు. కానీ పుల్లయ్య అని వేశారేమిటి?" కంగారుగా అన్నాడు. "నాకేమి తెలును. నేను మిమ్మల్ని చూసి (పిచ్చిపుల్లయ్య) అనుకున్నాను" మరోసారి నవ్విందామె. "నా పేరు పున్నారావు అని రాయండి ప్లీజ్" అడిగాను.

వీల్లేదు. అక్షరం కూడా మార్చటానికి వీల్లేదు. కావాలంటే మీ కార్డును కాన్సిల్ చేస్తాను." ఆమె రుసరుసలాడింది. "ఖర్మ. ఖర్మ" అంటూ కార్డు తీసుకుని డబ్బులిచ్చి ఇంటికి బయలుదేరాడు.

చంచలాక్షి భర్తకోసం ఎదురుచూసి లంచ్ బాక్స్ తీసుకుని ఇంటికి తాళం వేస్తుండగా పున్నారావు రావడం గమనించి గబగబా ఎదురెళ్ళింది. "అయ్యో! అయ్యో ఇదేం రూపమండి! మరీ ముష్టివాడికంటే అనహ్యంగా వుంది. కుక్కలు వెంటబడి కరిచాయా? ఒక కుక్కా మూడు కుక్కలా? మంచి కుక్కా పిచ్చి కుక్కా?

అది ఏ వీధి కుక్కో గమనించారా? మిమ్మల్ని కరచిన కుక్క చస్తే మరీ డేంజరు. మీ బొడ్డు చుట్టు ఇంతింతలావు ఇంజెక్షన్లు పధ్నాలుగు చేయించుకోవాలి. అసలే మీది దున్నపోతు శరీరం, నూది ఓ పట్టాన దిగదు. ఇప్పుడు నేనేం చేయాలిరో దేవుడోయ్!" చంచలాక్షి శోకాలు తీస్తున్నది. చుట్టు ప్రక్కల వాళ్ళు ఇంట్లోనుండి బయటకు వస్తున్నారు.

"కుక్క కాదే పిచ్చి మొహమా" పున్నారావు కొంచెం తేరుకుని.

"కుక్క కాదే! ఎవరైనా కొట్టారా? కొట్టిన వాళ్ళు మరీ ఇంత దారుణంగా గుర్తు తెలియకుండా కొట్టారా? వాళ్ళ చేతులు పడిపోను.

చీమకైనా అపకారం చేయలేరే! వంకాయ కూర తినలేరే! మీకు శత్రువులున్నారా? వాళ్ళ జిమ్మడ. వాళ్ళ చేతులు పడిపోను! వాళ్ళ వారం రోజులు వంకాయ కూర వండిపెట్ట" దీర్ఘాలు తీస్తున్నది చంచలాక్షి.

అంతలో జనం చుట్టుముట్టి ఏమైందని ప్రశ్నిస్తుంటే పున్నారావు సిగ్గుతో చితికిపోయాడు. "వాళ్ళంతా అడుగుతుంటే సమాధానం చెప్పండి. లేకపోతే నేను వంకాయకూర వండి పెడితే భరించలేక ఆత్మహత్య చేసుకున్నానుకుంటారు" విసుక్కున్న చంచలాక్షి.

"నన్ను ఎవరు కొట్టలేదు. రేషన్ కార్డుకోసం క్యూలో నిలబడితే తోపులాటకు ఇలా తయారయ్యాను అంతే!" మెల్లగా వివరించి ఇంట్లో దూరాను. ఆడాళ్ళంతా పైట ముఖాన కప్పుకుని కినుక్కున నవ్వి వెళ్ళిపోయారు.

"మరీ ఎంత చోద్యం! నేను సినిమా టికెట్ల కోసం క్యూలో కొట్లాడినా మెడలో బంగారు గొలుసైనా పోయింది కానీ, మరీ రూపు చెడిపోలేదు." అంటూ భర్త చేతిలో కార్డు తీసుకుని చూసి క్రిందపడి నవ్వి నవ్వి పొట్ట చేతితో పట్టుకుని వెక్కిళ్ళు విక్కుతుంటే పున్నారావు నీళ్ళు అందించాడు. అవి తాగి ఈ కార్డు మనది కాదు. ఎవరో పిచ్చి పుల్లయ్యది. ఆయన భార్యపేరు వంకజాక్షి" అన్నది. మళ్ళ నవ్వి.

"కాదు. కార్డు మనదే. పేర్లు మారాయి" అన్నాడు నీరసంగా.

"మీ పేరు మాత్రం చాలా బాగుంది కదూ! నవ్వుతూనే అన్నది చంచలాక్షి.

"బాగున్నదే" రుసరుస లాడాడు పున్నారావు.

************

ఇంట్లో వంచదార నిండుకున్నది రేషన్‌షాపు కెళ్ళి తీసుకురండి. నంచీ కార్డు తెచ్చి అందించింది చంచలాక్షి.

"షాపుకెళ్ళినప్పుడు తెచ్చుకోలేక పోయావా?"

"ఆ క్యూలో నేనెక్కడ నిలబడగలను? మీరే వెళ్ళండి" రుసరుసలాడింది.

పున్నారావు ఈసురోమంటు రేషన్ షాపు కెళ్ళాడు.

"షాపువారు కార్డు చూసి ఈ కార్డులోని మీది కాదులా వున్నది. కొత్తకార్డు ఇంకా రిజిస్ట్రేషన్ చేయించలేదు" అన్నాడు.

"పేరు మారిందండి" అన్నాడు పున్నారావు.

"అయితే మీ కార్డు నేను రిజిస్ట్రేషన్ చేయించుకోను" విసురుగా పున్నారావు మీదకు విసిరాడతను.

"అయితే ఎలాగండి? కంగారుగా అడిగాడు పున్నారావు.

"ఎలా ఏమిటి? రెండు నెలల రేషన్ నేన తీసుకుంటాను. ఇష్టం అయితే చెప్పండి లేకపోతే లేదు" విసుక్కున్నాడు షాపువాడు.




"ఖర్మ ఖర్మ అలాగే కానివ్వండి. వంచదార తీసుకెళ్ళకపోతే నా భార్య వంకాయ కాఫీ యిస్తుంది. వంచదార ఎలాగండి!"

"మీరు అచ్చం పిచ్చి పుల్లయ్యవలెనే వున్నారే! ఇంట్లో ఆ మాత్రం మేనేజ్ చేయలేకపోతే జీవితాంతం వంకాయకూర తినాల్సి వస్తుంది. ఆ ఎదురుగా షాపు మాబామ్మర్దిది. నేను చెప్పానని చెబితే పది పైసలు తగ్గిస్తాడు. అది తీసుకెళ్ళి రేషన్ షాపుదని చెప్పండి. వెళ్ళండి పుల్లయ్యగారూ! సారి పున్నారావు గారు."

సం



## కిందా మీదా పడ్డ అయేష

రాజ్‌కుమార్ కొహ్లీ ఒక మల్టీస్టారర్ సినిమా తీయబోతున్నాడని ఒక వార్త. అయితే అతని కొడుకు అర్మాన్ కొహ్లీని తన వలలో వేసుకుంటే తనకు ఆ చిత్రంలో ఛాన్స్ దొరకొచ్చని భావిస్తోంది అయేషాఝుల్కా.

అవులాద్ కె దుష్మన్ చిత్రం షూటింగ్‌లో రాజ్ కుమార్ చూస్తుండగా అతని కొడుకు అర్మాన్ కొహ్లీని చుట్టేసి క్రిందా, మీదా అటు ఇటు దొర్లసాగిందట అయేష.

అలా వేస్తే ఆమెకి ఛాన్స్ వస్తుందో రాదో కాని ఇమేజ్ మాత్రం తప్పకుండా పాడౌతుంది.

### వంటలు

"వసుంధర నువ్వు తయారు చేసే కొత్తరకం వంటకాలు తినలేకపోతున్నాను. అవి తినడం నాకు 'నరకం' లాగ వుంది... అన్నాడు" కొత్తగా కాపురానికొచ్చిన భార్యతో భర్త.

"ఇంకొక మూడు నెలలు ఓపిక పట్టండి..." అంది భార్య.

"ఏం...? ఆ తరువాత మానేస్తావా...?"

"కాదు... మీకు అలవాటై పోతుంది."

— గుత్తుల శ్రీనివాసరావు.